# అనుభవం...

ఫిబ్రవరి 2018

## ఐబీఎంలో అశ్విని నియామకానికి సహాయపడిన దృష్టి పునరావాసం



తిరుపతికి చెందిన ఎస్ అశ్వినికి పుట్టుకతోనే తీవ్రమైన మయోపియా మరియు తక్కువ ఎముక సాంద్రత ఉన్నాయి. డాక్టర్ల ప్రకారం ఇది ఆమె తల్లితండ్రుల రక్తసంబంధవివాహంవలన అయి ఉండవచ్చు. ఆరవ తరగతి చదువుతున్నప్పుడు ఒక పెన్సిల్ గాయంవలన ఆమె కుడికంటి చూపు పోయింది, ఆమె ఎడమకన్ను కూడా ప్రభావితమయింది. ఎడమకంటిలో ల్యుకోమా, సైనస్ మరియు మైగ్రేన్ వంటి అనేక ఆరోగ్య సమస్యలు ఆమె దృష్టి మరియు వినికిడిని మరింత దిగజార్చాయి. ప్రారంభంలో ఆఘాతం తగిలినా ఆమె కుంగిపోకుండా పాఠశాల చదువు పూర్తిచేసింది. కానీ, ఇంజనీరింగ్ చదవడానికి ప్రోత్సాహం లభించలేదు. ఆమె కుటుంబం ఆమెను ఎల్విపిఇఐలోని దృష్టి పునరావాస కేంద్రానికి తీసుకువచ్చారు. వృత్తిపరమైన కౌన్సిలింగ్ మరియు చలనశీలత, ప్రత్యేక సహాయక సాఫ్ట్‌వేర్ మరియు దృష్టిమాంద్య పరికరాల ఉపయోగంలో ఇచ్చిన శిక్షణ ఆమె పోగొట్టుకున్న ఆత్మవిశ్వాసాన్ని తిరిగిపొందడంలో సహాయపడింది. మంచిచూపున్న తన సహవిద్యార్థులతో సమానంగా ఆమె తన బీటెక్ పూర్తిచేయడమేకాక ఐబీఎంలో అసోసియేట్ సిస్టమ్స్ ఇంజనీర్‌గా నియామక పత్రాన్ని అందుకున్నది. "ఎల్విపిఇఐ నా వర్ణహీనమైన జీవితంలో రంగులను నింపింది. సంస్థ బృందంతో ప్రేరణపోందిన నేను ఇటువంటి సమస్యలను ఎదుర్కొంటున్న వారికి మద్దతునివ్వడానికి 'క్రాంతి –రే ఆఫ్ హోప్' పేరుతో ఒక లాభాపేక్షలేని సంస్థను ప్రారంభించాను." అన్నది అశ్విని.

"డా రమేష్ కేకున్నయ మరియు ఆయన అత్యంత సమర్ధవంతమైన బృందంచే నా కంటి శస్త్రచికిత్స జరిగిన తరువాత ఎల్విపిఇఐకు ధన్యవాదాలు మరియు నా ప్రశంశలను తెలుపుకుంటున్నాను. సంస్థలో నేను కలిసిన సిబ్బంది అందరూ ఎంతో మర్యాదగా, సహాయకారిగా ఉన్నారు. నాతో క్షుణ్ణంగా శస్త్రచికిత్స పూర్వ సంప్రదింపులు జరిపినందుకు డా మిహికా త్రివేది మరియు డా ఉప్పల్ గాంధికి; మాకున్న పరిమిత సమయంలో ప్రాసెసింగ్ చేయడంలో శ్రద్ధాపూర్వక ప్రయత్నాలకు లక్కా విజయలక్ష్మికి; నా ప్రయాణాన్ని కేవలం ఒక్కరోజుకి వాయిదావేయడానికి ఎయిర్‌లైన్స్ ఆఫీసుకి అతి రద్దీ సమయంలో తన మోటర్‌బైక్‌పై అక్షరాలా పరుగెత్తించిన అడ్మినిస్ట్రేటివ్ అసిస్టెంట్ మొహమ్మద్ ఖయ్యూంకి; నా శస్త్ర చికిత్స తరువాత నాకు నా కూతురిలాగా సంరక్షణనిచ్చిన వార్డ్ నర్స్ సిస్టర్ శాంతకు నా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయదలచుకున్నాను ఇటువంటి సంరక్షణ మరియు ఆదరణ అందరూ కోరుకునే సుగుణం. ఆపరేషన్ థియేటర్లోని కె దుర్గ నేను క్షేమంగా నా హోటల్ చేరుకునేలా జాగ్రత్త తీసుకున్నది. అందరికన్నా ముఖ్యంగా డా రమేష్ కేకున్నయకు ఆయన వృత్తిధర్మానికి మరియు నైపుణ్యానికి ఎంతో అభివాదాలు. ఆయనను మొట్టమొదటిసారిగా కలిసినప్పటినుంచి నేను సురక్షిత హస్తాలలో ఉన్నానని నేను తెలుసుకున్నాను."

**శశి షా,** ఆఫ్రికా

(శ్రీ షా మెల్లకన్నుకై శస్త్రచికిత్స చేయించుకున్నారు)